సీఎం రిలీఫ్ ఫండ్
చెక్కు పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న డ్యాగల రాకేష్ కుమార్

హయత్‌నగర్, డిసెంబర్ 1 :ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన కుసనపల్లి రవీందర్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసినట్లు బీఆర్ఎస్ డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు డ్యాగల రాకేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హయత్‌నగర్ డివిజన్ బంజారాకాలనీకి చెందిన కుసనపల్లి రవీందర్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.25,500లు మంజూరయ్యారు. ఈ సందర్భంగా బాధితుడు రవీందర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దంతవైద్య డాక్టర్లకు సన్మానం

అబిడ్స్, డిసెంబర్1 : ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్ డెంటిస్ట్ సొసైటి వారి 13వ వార్షిక సన్మానోత్సవ కార్యక్రమం ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 7వందలకు పైగా అనుబంధ ప్రాంతీయ డెం టల్ చారిటబుల్ హాస్పిటల్స్‌లో సేవలందించిన డెంటిస్టుల కృషిని గుర్తించి సన్మానించారు. అనంతరం వారికి ఫెలోషిప్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సొసైటి అధ్యక్షుడు సునిల్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దేశం నలుమూలల నుంచి అర్హత పొందిన డెంటిస్టులు తమ ప్రాంతీయ హస్పటల్లలో చేరి రోగులకు సెవలందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.ఎన్. స్వామి హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమం లో మిడ్స్ ప్రిన్సిపాల్ నిజామబాద్, ప్రతాప్‌కుమార్, డాక్టర్ చలపతిరావు, డాక్టర్ రాకేశ్‌మొహదే, డాక్టర్ అవినాష్, డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజలో సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లో ఉన్న తోట ఎట్టారెడ్డి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పలు ఎమ్మెల్యేను మెమోంటోతో ఘనంగా సత్కరించారు. అయ్యప్ప కృపతో మహేశ్వరం నియోజక వర్గం ప్రజలను చల్లగా చూడాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధి జరిగే విధంగా స్వామి కృప చూపాలన్నారు. ప్రజలందరు సుభిక్షంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పలు పాల్గొన్నారు. – బడంగ్‌పేట, డిసెంబర్1

కాలనీలలో ఉన్న సమస్యలను గుర్తిస్తాం

బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రతి గడపకు మున్సిపల్ సిబ్బంది వెళ్తున్నదని కమిషనర్ సరస్వతి తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న సమస్యలను రికార్డు చేసుకొని దశల వారీగా పరిష్కారం చేయడానికి చొరవ తీసుకుంటున్నామన్నారు. ఏ కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి మున్సిపల్ దృష్టికి తీసు కెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, అధికారులు తదితరులు ఉన్నారు.

– బడంగ్‌పేట, డిసెంబర్ 1:

కార్తీకమాసం చివరి రోజు సందర్భంగా శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



కార్తీక వనమహోత్సవంలో పాల్గొన్న అంజలిగౌడ్, తదితరులు

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

చివరి ఆదివారం కావడంతో ఎక్కడికక్కడ కార్తీక వనమహోత్సవాలు

మన్సూరాబాద్, డిసెంబర్ 1: కార్తీకమాసం చివరిరోజు అమావాస్యను పురస్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మన్సూరాబాద్, శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయం, సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీలలితా నాగలింగేశ్వరస్వామి దేవాలయం, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయం, జడ్జెస్‌కాలనీ ఫేజ్–1 లోని శివాలయానికి భక్తులు ఉదయాన్నే చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసాయినగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేష్‌యాదవ్ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గాదేవి దేవాలయ అర్చకులు బాలమురళిశర్మ, యాదగిరి, హన్మంతరావు, రమేష్, రవి, మురళి, అశోక్, రమణమూర్తి, అజయ్, లక్ష్మయ్య, కేశవులు పాల్గొన్నారు.

వనస్థలిపురం డీర్ పార్కులో..

హయత్‌నగర్: కార్తీక మాసంలో హయత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు శివగౌని అంజలిగౌడ్ ఆధ్వర్యంలో పలువురు మహిళలు ఆదివారం వనమహోత్సవం ఘనంగా జరుపుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వనస్థలిపురం డీర్ పార్కులో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలపోటీలు నిర్వహించుకున్నారు. ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు లక్ష్మి, రేణుక, శ్వేత, సౌజన్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వాదం: బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ యువజన విభాగం నాయకుడు మహమ్మద్ షోయబ్ వుద్దీన్ హైదర్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం బీఆర్ఎస్ మలక్‌పేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సయ్యద్ లాయక్ అలీతో కలిసి మాజీ హోంశాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీని ఆజంపురాలోని పార్టీ కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహమద్ అలీ శాలువా కప్పి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉమర్ బిన్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.– మలక్‌పేట, డిసెంబర్ 1

చాట్ల శ్రీరాములు ప్రతిభా పురస్కారానికి ఎస్.కె. మిశ్రో

5న తెలుగు వర్సిటీలో మిశ్రోకు రూ. 20వేల నగదుతో పాటు పురస్కారం ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, డిసెంబర్ 1: ప్రఖ్యాత రంగస్థల, టీవీ, చలనచిత్ర నటుడు, దర్శకుడు ఎస్.కె. మిశ్రో నాటకరంగానికి చేసిన కృషికి గాను చాట్ల శ్రీరాములు పేరిట నెలకొల్పిన ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డాక్టర్ కె.వి. రమణాచారి వెల్లడించారు. రెడ్‌హిల్స్‌లోని రమణాచారి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ.. రసరంజని, చాట్ల శ్రీరాములు థియేటర్ ట్రస్టు ఆధ్వర్యంలో చాట్ల శ్రీరాములు 93వ జయంతి వేడుకలు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో డిసెంబర్ 5న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాటకరంగమే తపస్సుగా భావించిన చాట్ల శ్రీరాములు నిత్య కృశీవలుడని, ఎన్నో అవార్డులు, పురస్కారాలు అందుకుని నాటకరంగ కళాకారులకు మార్గదర్శకంగా నిలిచారని గుర్తు చేశారు. చాట్ల శ్రీరాములు సంకల్పం మేరకు 1999నుంచి ప్రతి ఏటా నాటక రంగ విశిష్టునికి రూ.20వేల నగదుతో సత్కరించే సంప్రదాయం కొనసాగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ఎస్.కె మిశ్రోను ఈ అవార్డుకు కమిటీ సభ్యులు ఎంపిక చేశారని ఈ నెల 5న పురస్కారాన్ని ప్రధానం చేసి ఘనంగా సత్కరించనున్నట్లు వివరించారు. సమాజంలోని సమస్యలకు అద్దంపట్టే అంశాలతో యువభేరి థియేటర్ నిర్వహణలో నా శత్రువు నాటికను ఈ సందర్భంగా పలువురు నటీనటులు వేదికపై ప్రదర్శిస్తారని రసరంజని కార్యదర్శి కేతినీడి నటరాజు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు రామకోటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు అరుణ్‌కుమార్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేవీ రమణాచారి చిత్రంలో తదితరులు

రహదారులకు మరమ్మతులు చేపట్టండి

అధికారులను ఆదేశించిన మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి

రోడ్డు పనులు చేయించాలని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కోరుతున్న పీఏసీఎస్ వైస్ చైర్మన్, మాజీ సర్పంచుల బృందం

మహేశ్వరం , డిసెంబర్ 1 : అధ్వానంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేయించాలని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద గోల్కొండ నుంచి కోల్ల పడకల్ పోయో రెండు లైన్ల రోడ్డుకు మరమ్మతులు చేయించాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి వెంకటేశ్వర రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గాదె థామస్ రెడ్డి, మాజీ సర్పంచులు బండారు లింగం ముదిరాజ్, మంత్రి రాజేష్, రంగారెడ్డి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎంఎ సమీర్, రమేష్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు ఎమ్మెల్యేను కలిసి విజ్ఞప్తి చేశారు.

ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. రోడ్డు పనులు చేయించాలని ఆదేశాలు జారీ చేశారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటే ఎలా ప్రయాణం చేస్తారని అధికారులను ఆమె ప్రశ్నించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపట్టాలన్నారు.

4న ఘంటసాల జయంతి

రవీంద్రభారతి, డిసెంబర్ 1 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, శ్రుతిలయ పౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీ సాయంత్రం 4.30కు రవీంద్రభారతిలో ఘంటసాల 102వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు, బొక్క భీంరెడ్డి, గాయని ఆమని ఒక ప్రకటనలో తెలిపారు.

గాయని శైలజకు ఘంటసాల జీవన సాఫల్యపురస్కారం బహూకరణ కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క. కోలేటి దామోదర్ గప్తా, సుద్దాల అశోక్‌తేజ హాజరవుతారని తెలిపారు. అనంతరం గాయని అమని బృందంచే సీల్‌వెల్ సుస్వరాలు 66 కార్యక్రమం ఉంటుందని అన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కాచిగూడ,డిసెంబర్ 1: ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు పాటించాలని కాచిగూడ ట్రాఫిక్ ఏఎస్సై అనిల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం బర్కత్‌పుర చమాన్‌లో స్పెషల్ డ్రవ్ నిర్వహించి, హెల్మెట్ వాడకం, ఓవర్ టేక్, రాంగ్ రూట్‌లో వెల్లడంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ.. రోడ్లపై వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ రూల్స్ పాటి స్తే ప్రమాదాలు జరుగవని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

118 జీవోను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాలనీ సంక్షేమ సంఘాల ఫోరం నాయకులు

బాధిత కాలనీ సంక్షేమ సంఘాల ఆగ్రహం

వనస్థలిపురం, డిసెంబర్ 1 : మధ్య తరగతి ప్రజల రిజిస్ట్రేషన్ల సమస్యను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 118 జీవోను ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని బాధిత కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఎస్కేడినగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది ఐక్యవేదిక ఏర్పాటు చేసి, పనిగట్టుకుని విషపూరిత ప్రచారం చేస్తున్నారన్నారు. తమ కష్టాలు పూర్తిగా తెలిసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కింది స్థాయి నుంచి ముఖ్యమంత్రి వరకు సమస్యను వివరించి ఎంతో శ్రమించి జీవోను తీసుకొచ్చారన్నారు. అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు సహకరించారన్నారు. కాంగ్రెస్ వచ్చాక తమ ఆశలపై నీరు జల్లడంతోపాటు అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే కరపత్రాన్ని ముద్రించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. జీవో నంబర్ 118ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీసీఎల్ఏ అధికారులను కలిసి సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. మధుయాష్కిని నమ్ముకుంటే నట్టేట మునుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘాల ఫోరం నాయకులు పుల్లారెడ్డి, పోగుల రాంబాబు, చీమర్ల కృష్ణారెడ్డి, ముత్యంరావు, రాజిరెడ్డి, సతీష్ చౌదరి, శ్రీనివాస్‌గౌడ్, జగన్మోహన్‌రెడ్డి, యాదగిరి, రాజు యాదవ్, కృష్ణారావు, జానకిరామారావు, గోపాల్‌రావు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యం

కాంపాటి విష్ణు (ఫైల్)

హయత్‌నగర్, డిసెంబర్ 1 :కళాశాలకు వెళ్లిన ఓ విద్యార్థి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసు కున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్దఅంబర్‌పేటకు చెందిన కాంపాటి భాస్కర్ పెద్దకుమారుడు విష్ణు(17), హయత్‌నగర్‌లో ఉన్న వర్డ్ అండ్ డీడ్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. శనివారం ఉదయం 8 గంటలకు కళాశాలకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన విష్ణు సాయంత్రం అయినా ఇంటికి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల వద్ద, కళాశాలకు వెళ్లి కుమారుడి ఆచూకీ కోసం వెతికినా దొరకలేదు. తండ్రి భాస్కర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

బండ్లగూడ / మైలార్‌దేవ్‌పల్లి: రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ తెలిపారు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నం.134, శివరాంపల్లి 258, మొయినాబాద్ వద్ద ప్రమాద స్థలాలను గుర్తించి రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్‌తో కలిసి సందర్శించారు.

తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య

కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

కందుకూరు, డిసెంబర్ 1 : తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీశైలం జాతీయ రహదారిపై ఆయన చిత్రపటానికి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండు ముదిరాజ్ మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కొర్వి సురేందర్ ముదిరాజ్,నల్లి సుదర్శన్ ముదిరాజ్, బాల్‌రాజ్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షుడు కాకి రాములు ముదిరాజ్,మామిళ్ల ప్రవీణ్ ముదిరాజ్, తాళ్ల నరేందర్ ముదిరాజ్, నల్లి శ్రీధర్ ముదిరాజ్ లింగం ముదిరాజ్,ఆంజనేయులు ముదిరాజ్, వినోద్ ముదిరాజ్,బాబు ముదిరాజ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నీటిని వృథా చేయకండి

ఖైరతాబాద్, డిసెంబర్ 1 : ప్రజలు తమ నిత్య జీవితంలో నీటి వృథాను అరికట్టాలని విశ్రాంత హైడ్రాలజిస్ట్ జాలా సత్యనారాయణ సూచించారు. ఆదివారం నీటి సంరక్షణపై ఖైరతాబాద్ డబుల్ బెడ్రూం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. నీటి విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఒక్క రోజు నీరు రాకుంటే ఇబ్బంది ఎదురవుతుందో ప్రజలందరికి తెలుసునని, నీటి వృథా చేస్తే భావి తరాలు ఇబ్బందులు పడుతాయన్నారు. బెంగళూరు, చెన్నై నగరాల్లో అదే పరిస్థితి నెలకొందన్నారు.

సాయిబాబా దేవాలయంలో..
గణపతి సహస్రాభిషేకం

మలక్‌పేట, డిసెంబర్ 1: కార్తీక మాసం చివరిరోజు అమావాస్యను పురస్కరించుకొని పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం గణపతి సహస్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల ఆహ్వానం మేరకు వందమంది బ్రాహ్మణులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక సమన్వయకర్త వినోద్‌కుమార్ మహావాది ఆధ్వర్యంలో వేద పండితులు రఘు కిశోర్, రమణ ప్రసాద్, శ్యాం ప్రసాద్, పల్లి మనోహర్, విఠల్, గిరిలు గణపతి సహస్ర రుద్ర నమకం, చమకం, శ్రీ సూక్త పురుష సూక్త, దేవీ సూక్త, మన్యు సూక్త, దశ శాంతులతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అథర్వ శీర్ష పఠనాన్ని గావించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సురేష్, లక్ష్మణ్, హేమా, సుజాత,శోభ, వసుందర తదితరులు పాల్గొన్నారు.

కార్తిక మాసం సందర్భంగా తిరుపతిలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో ఆదివారం నాంపల్లి విజయనగర్ కాలనీకి చెందిన సంగీత గురువు విజయమూరి లక్ష్మి తన శిష్యబృందంతో భక్తి సంగీత కచేరి నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య, త్యాగరాజ రచనలలోని పలు కృతులు, వర్ణాలను గానం చేసి సంగీత ప్రియులను అలరించారు.

– తెలుగు యూనివర్సిటీ

హెచ్ఐవీని నిర్మూలిద్దాం.. ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం

ఉప్పల్, డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ / హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల పట్ల సంఘీభావాన్ని తెలపాలని, వ్యాధికి వ్యతిరేకంగా నిబద్ధతతో కూడిన పోరాటం అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ డా. కే.విజయ్‌కుమార్ ర్యాలీని ప్రారంభిస్తూ అన్నారు. చికిత్స కన్న నివారణ మిన్న, స్వీయనియంత్రణ, నైతిక వర్తనం, మంచి జీవనశైలి, ఆరోగ్యకరమైన జీవితానికి కారణమని ఆయన పేర్కొన్నారు. అవగాహన ఉన్నా ఆచరణ లేకుంటే హెచ్ఐవీ సోకుతుందని, నివారణ బాధ్యత అందరిదీ అని అన్నారు. కరచాలనం ద్వారా హెచ్ఐవీ రాదనీ, హెచ్ఐవీ వ్యాధిని దూరం పెడదామని వైస్ ప్రిన్సిపాల్, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డా.వరప్రసాద్ అన్నారు. హెచ్ఐవీని నిర్మూలిద్దాం, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని నినాదాలు చేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులు ఉప్పల్ కూరగాయల మార్కెట్, బస్‌స్టాండ్, ప్రధాన రహదారి ప్రాంతాల్లో ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ విశ్వనాథ్‌కుమార్, అధ్యాపకులు డా.సత్యనారాయణ, డా.రాజశ్రీ, పి.విజయ్‌కుమార్, ఎన్.యమున, డా.వి. శ్రీనివాసరావు, చంద్రసాగర్, కే.అరుణ, ఫర్వీన్, దామోదర్, పుష్ప, షకీలా తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my Client **Smt. Kethavath Roja W/o. Kethavath Balmanth,** R/o. Plot No. G-2, Block No.22, Adarsh Nagar, Bhupesh Guptha Nagar, Karmanghat, Ranga Reddy District has entered into Sub-Agreement of Sale with **Sri Ponugoti Gopal Rao, S/o. Ponugoti Panduranga Rao** R/o. H.No. 9-8/A/1, Plot No.63, Vintage Homes, Road No.2, Turkayamjal Village, Abdullapurmet Mandal, Ranga Reddy District. for purchase of piece and parcel of Plot No.560 South Part, admeasuring an area of 200 Sq.Yards, or 167.22 Sq.Mts., in Sy. Nos. 371, 383, 385, 386, 388, 390, 394, 407, 408, 412, 413, situated at A.V.Nagar - V of Nadergul Village, Balapur Mandal, Ranga Reddy District and bounded by North: Plot No. 560 North Part, South: 40 Feet Wide Road, East: 30 Feet Wide Road & West: Plot No.545 and paid substantial amount to the Agreement Holder as advance. **Sri Ponugoti Gopal Rao in turn has entered into an Agreement of Sale with 1)Ponugoti Giri Prasad, S/o. P.Anjal Rao, R/o. Plot No.6, Madhura Nagar, Phase-III, Almasguda, Balapur Mandal, Ranga Reddy District, 2) Madavaram Bhupathi Rao, S/o. M.Laxma Rao, R/o. H.No.29-50, Edulagudem, Miryalguda Mandal, Nalgonda District who are the owners of the said property.** If any person/ persons, branch, institutions have any claim right, title, interest objections whatsoever are hereby put on notice to submit their objection if any along with all relevant original documents within Seven days from the date of this notice at my office address given below. Failing which my client shall complete the sale transaction and get the sale deed registered and thereafter any objection raised by any person shall be null and void.

Sd/- **K.RAMA DEVI,**
Advocate
P.No.92, H.No.8-46, Maitripuram,
Karmanghat, R R District
Cell No.9849547093, 9392930232